# ఎంసీహెచ్‌లో ఘోరం

- బయో మెడికల్ వ్యర్థాల డ్రైనేజీ లీకేజీ
- పట్టించుకోని అధికార యంత్రాంగం!
- ఆసుపత్రి అంతటా కంపు కొడుతున్న వాతావరణం.. రోగులు, గర్భిణుల నరకయాతన








తాండూర్ వుదయం ప్రతినిధి జులై 7:-ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం ( ఎం సి హెచ్)ఇప్పుడు రోగాల అడ్డాగా మారుతోంది. ఆసుపత్రిలోని బయో మెడికల్ వ్యర్థాల స్టోరేజ్ పాయింట్ నుండి వెలువడే ప్రమాదకరమైన ద్రవ వ్యర్థాలు నేరుగా డ్రైనేజీ లైన్లకు లీక్ అవుతున్నా, ప్రభుత్వ అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ఫలితంగా ఆసుపత్రి ప్రాంగణమంతా తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతోంది.

**నిబంధనలు గాల్లోకి ..**

నిజానికి, ఆసుపత్రి నుంచి వచ్చే బయో మెడికల్ వ్యర్థాలను అత్యంత జాగ్రత్తగా నిర్దేశిత నిబంధనల ప్రకారం పారద్రోలాలి. కానీ, ఇక్కడ స్టోరేజ్ రూమ్ పక్కనే ఉన్న డ్రైనేజీ పైపులు పగిలిపోయి, వ్యర్థ రసాయనాలు, రక్తం, ఇతర ప్రమాదకర ద్రవాలు మురుగునీటిలో కలిసిపోతున్నాయి. దీనివల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు వేగంగా వ్యాపించే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**రోగులు, పసిబిడ్డల అల్లాటల్లాటం**

మాతా శిశు సంరక్షణ కేంద్రం కావడంతో ఇక్కడికి వందలాది మంది గర్భిణులు, బాలింతలు, పసిపిల్లలు వస్తుంటారు. దుర్వాసన భరించలేక రోగులు ముక్కులు మూసుకుని కాలం వెళ్లదీస్తున్నారు.నెలలు నిండిన భార్యను డెలివరీ కోసం తీసుకొచ్చాను. ఇక్కడి కంపు చూస్తే ఆరోగ్యంగా ఉన్నవాళ్లకు కూడా రోగాలు వచ్చేలా ఉన్నాయి. వార్డుల్లో కనీసం కూర్చోలేకపోతున్నాం" అని ఒక రోగి బంధువు ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**

ఈ దారుణ పరిస్థితిపై ఆసుపత్రి సిబ్బందికి, సంబంధిత మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప, శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు, రోగుల బంధువులు మండిపడుతున్నారు.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు, కలెక్టర్ తక్షణమే స్పందించి, ఎంసీహెచ్‌లోని బయో మెడికల్ డ్రైనేజీ లీకేజీని అరికట్టాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నింగికెగిరిన తార సయ్యద్ బషీర్.....







శివ్వంపేట వుదయం: మెదక్ జిల్లా శివంపేట మండల పరిధిలోని చిన్న గొట్టిముక్కల గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త ఉపాధ్యాయులు ఎంతోమందిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు. సయ్యద్ బషీర్ మృతి చెందారు. ఈ వార్త తెలుసుకున్న బి. ఆర్. ఎస్. మండల పార్టీ నాయకులు రాష్ట్ర నాయకులు సయ్యద్ బషీర్ నివాసానికి బయలుదేరి సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సయ్యద్ బషీద్ మంచి గురువు అని విద్యావేత్త అందరితో కలిసిమెలిసి ఉండేవాడని. విద్యార్థుల పట్ల ప్రేమ భావంతో ఉ ండి ఎంతోమందిని తీర్చిదిద్ది ఉన్నంత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించిన ఉపాధ్యాయులు అని. వారి మరణ వార్త చాలా బాధాకరమని వారితో మాట్లాడుతుంటే బాధలన్నీ పోయి సంతోషంగా ఉన్నామని అనిపించేదని. వారి ముఖం ఎప్పుడు చిరునవ్వులతో ఉండేదని వారి ఆత్మకు శాంతిని చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని వారు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ తీవ్ర విశ్వదాని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణరావు. సింగాయపల్లి గోపి. ఉప సర్పంచ్ పాపయ్య. కిషన్ రావు. బిక్షపతి రావు. పోస్ట్ ఆఫీస్ నర్సింగరావు. చెన్నాపురం అంజయ్య. ముస్లిం సోదరులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురు పీఠంలో రాకేష్ కుటుంబ సభ్యులు.....



శివ్వంపేట వుదయం :మెదక్ జిల్లా శివంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ దివ్య ఆశీస్సులతో గూడూరు గ్రామ వాస్తవ్యులు పెద్దగోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు నిర్మించి ప్రతిష్టించిన దేవతామూర్తులు కొలువుతీరి భక్తులకు నిత్యం దర్శనమిస్తూ వారి కోరిన కోరికలను నెరవేస్తున్న శ్రీ దత్తాత్రేయ మహాస్వామి శిరిడి సాయిబాబా దేవతామృతులకు. నేడు హైదరాబాద్ వాస్తవ్యులు రాకేష్ వారి కుటుంబ సభ్యులు శ్రీశ్రీశ్రీ విశ్వ యోగి విశ్వం జి మహారాజ్ స్వామి జి ప్రియ భక్తులు శ్రీ గురు పీఠంలో వెలసిన శిరిడి సాయిబాబాను. దత్తాత్రేయ మహాస్వామిని దర్శించుకుని అనంతరం వారు మాట్లాడుతూ. శ్రీ గురు పీఠంలో వెలసిన దేవతామూర్తులను చూస్తుంటే సాక్షాత్తు మహాదేవతలు. విష్ణు .ఈశ్వర. బ్రహ్మ . ఈ త్రిమూర్తులు కలిసి వస్తున్నట్లు ఉందని. అదేవిధంగా శిరిడి సాయిబాబా షిరిడీలో ఏ విధంగా ఉందో ఇక్కడ అదే విధంగా దర్శనం ఇవ్వడం ఈ ప్రాంతం ఋషులు దేవతలు పూర్వము ఈ ప్రాంతంలో నివసించినట్లు ఉందని. ఈ కలియుగంలో ఆ దేవతామూర్తులు తిరిగి ఈ ప్రాంతానికి వచ్చి తమ నివాసంలో ఉన్నట్లు ఉందని వారు వివరించారు. ఈ అద్భుతమైన నిర్మాణం ఒకే ప్రాంతంలో త్రిమూర్తుల దర్శనం. షిరిడి సాయిబాబా దర్శనం. ఈ దేవతామూర్తులతోపాటు పంచవటి ప్రకృతిని దర్శించుకోవడం ఈ జన్మకి ఇంతకన్నా ఏంటి అన్నట్టుగా ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందుతుందని ఇది నిర్మించిన దంపతులు రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు కలియుగం అనంతరం కూడా వీరి పేరు ఉంటుందని వారికి వారి కుటుంబ సభ్యులకి ఇక్కడికి విచ్చేస్తున్న భక్తులు రుణపడి ఉంటారని వారు వివరించారు. ఈ దేవత మూర్తులను దర్శించుకున్నచో సకల పాపాలు తొలగి సిరి సంపదలు. ఆయురారోగ్యాలతో తూలతూగుతారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పండితులు నటరాజ్ శర్మ. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణలో రైతులకు అండగా నిలిచిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు. ముఖ్య నేతలు....

**ముందస్తు అరెస్ట్ చేసి చిన్న శంకరంపేట. శివ్వంపేట పోలీస్ స్టేషన్లకు తరలింపు.....**



శివ్వంపేట వుదయం : మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం చెట్ల గౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమ నుండి వదులుతున్న కాలుష్య జలాలు రైతుల పొలాల్లోకి వదులుతున్నారు. దీంతో రైతుల పంటల సాగుకు ఆటంకం కలుగుతుందని గ్రామస్తులు పరిశ్రమ పరిశ్రమ వద్దంటూ ఆందోళనకు దిగిన విషయం అందరికీ తెలిసిందే. ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో పిసిబి. శాఖతోపాటు. వివిధ శాఖల అధికారులు సోమవారం నాడు ఆ ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టారు. దీంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున పోలీసు బలగా లు కూడా మోహరించాయి. అక్కడి ప్రజలు రైతులకు మద్దతుగా బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు. మాజీ ప్రజా ప్రతినిధులు. ముఖ్య నేతలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని రైతులకు అండగా నిలవడం జరిగింది. అక్కడికి వెళ్లిన జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన గజ్వేల్ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డిని ముందస్తుగా అరెస్ట్ చేసి చిన్న శంకరంపేట పోలీసులకు తరలించారు. అదేవిధంగా తూప్రాన్ జడ్పిటిసి సభ్యులు బసవన్న గారి సత్యనారాయణ గౌడ్., రంగయ్యపల్లి మాజీ సర్పంచ్ కర్రే నాగభూషణం. మినాజీపేట మాజీ సర్పంచ్ కుమార్ యాదవ్. టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు మహబూబ్ రెడ్డి. ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆర్ నర్సింలు నాయకులు శేఖర్ తదితరు లను కూడా ముందస్తుగా అరెస్ట్ చేసి శివ్వంపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకున్న శివ్వంపేట మాజీ ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ శివ్వంపేట పోలీస్ స్టేషన్కు వచ్చి వారికి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ రైతులకు అండగా బి ఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు నిలిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం సహించరాని విషయం అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలతోపాటు .రైతులు కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తిరగబడటం ఖాయమని కల్లూరి హరికృష్ణ హెచ్చరించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**బీఎల్ఓ ల ఇంటింటి ఫారాల పంపిణీని పరిశీలన...**

**గ్రామ సభల ద్వారా రీ సర్వే పనులు వేగవంతం చేయాలి...**

**జాతీయ రహదారి భూసేకరణ పనులను పరిశీలన...**

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత**



కోరుట్ల జులై 07 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే సర్ ప్రక్రియతో పాటు కోరుట్ల ఆర్డీఓ కార్యాలయంలోని జాతీయ రహదారి ఎన్ హెచ్ భూసేకరణ పనులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా బీఎల్ఓ లు ఓటర్లకు ఫారాల పంపిణీ వివరాల నమోదు అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలన్నారు ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూసర్వే రీ సర్వే సందర్భంగా మేడిపెల్లి మండలంలోని దమ్మన్న పేట గ్రామంలో భూముల రీ సర్వేకు సంభందించిన అవగాహన సదస్సు (గ్రామ సభ) నిర్వహించారు భూమి రీ సర్వే చేయుటలో చట్టం పరిదిలో ఉన్నా సర్వే కార్యాక్రమాల గురించి సర్వే చేయు పని విదానాల గురించి ఇట్టి గ్రామ సభలో గ్రామ రైతులకు గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు అనంతరం జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు భూసేకరణ ప్రక్రియలో ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ అర్హులైన భూ యజమానులకు ఎలాంటి జాప్యం లేకుండా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి భూమి కొలతల ఏడి కిషన్ ప్రసాద్ తహసీల్దార్ ఎంపిడివో సంబంధిత సిబ్బంది బీఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు

# రైతుల పంటలకు సక్రమంగా విద్యుత్ సరఫరా అందించాలి

**బి ఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి బుద్ధుల బిక్షపతి......**



శివ్వంపేట వుదయం :ప్రస్తుతం రైతాంగం తమ వ్యవసాయ భూముల్లో ఈ సమయం ఆసన్నమైందని. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పంటలు సాగు చేస్తున్న రైతాంగానికి సక్రమంగా విద్యుత్ సరఫరా అందించాలని బి ఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి బుద్ధుల బిక్షపతి అన్నారు. సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కరెంట్ కష్టాలు లేవని. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రైతాంగానికి సక్రమంగా త్రీఫేస్ కరెంటు అందించడం లేదని ఆయన ఆరోపించారు. కరెంటు పరిస్థితిని చూస్తూ రైతులు ఆందోళన చెందుతున్నారని బుద్ధుల బిక్షపతి గుర్తు చేశారు. విద్యుత్ శాఖ అధికారులు అన్ని గ్రామాల్లో పర్యటించి విద్యుత్ సరఫరా విషయంపై ఆరా తీస్తే విషయం తెలుస్తుందని ఆయన వివరించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పంటలన్నీ సస్యశ్యామలంగా ఉండేవని ఆయన అన్నారు. రైతాంగానికి కరెంటు కష్టాలు రాకుండా చూడాల్సిన అవసరం ఉందని తక్షణమే అంతరాయం లేకుండా 24 గంటలు వ్యవసాయానికి త్రీఫేస్ కరెంటు సరఫరా అందించాలని బుద్ధుల బిక్షపతి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండలంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్లను బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముట్టడించి రైతాంగానికి న్యాయం జరిగే వరకూ ఆందోళన చేస్తామని బుద్ధుల బిక్షపతి స్పష్టం చేశారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం...

**46 మంది పేదలకు పూర్తిగా ఉచిత ఐ ఓ ఎల్ కంటి శస్త్ర చికిత్సలు...**

**ప్రయాణ వసతి ఉచిత భోజనం...**




కోరుట్ల జులై 07 (వుదయం ప్రతినిధి) మానవసేవయే మాధవసేవ అనే మహోన్నత లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు ఇట్టి నేత్ర వైద్య శిబిరం విజయవంతంగా ముగిసినట్లు లయన్స్ క్లబ్ నేతలు తెలిపారు ఇట్టి నేత్ర వైద్య శిబిరంలో సుమారు 100 మందికి పైగా రోగులకు ప్రముఖ నేత్ర వైద్యాన్ని పునులు సమగ్ర కండి పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించాడు పరీక్షల అనంతరం 46 మంది రోగులకు కంటి శస్త్ర చికిత్స అత్యవసరమని నేత్ర వైద్యులు నిర్ధారించారు వారికి సాధారణంగా సుమారు 15 వేల రూపాయల విలువైన ఇంటర్ అక్యూలర్ లెన్స్ (ఐఓఎల్) కంటి శస్త్ర చికిత్సలను లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో పూర్తిగా ఉచితంగా అందించనున్నామన్నారు కరీంనగర్ లోని రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రికి ఉచితంగా తరలించారు శస్త్ర చికిత్సలతో పాటు ప్రయాణ సౌకర్యం రెండు రోజుల వసతి భోజనం అవసరమైన వైద్య సేవలు అన్ని పూర్తిగా ఉచితంగా అందించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స చేయించుకోలేకపోతున్న నిరుపేదలకు ఈ సేవ నిజమైన వరంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఫ్ వి డి జి లయన్ గుంటుక చంద్రప్రకాష్ విచ్చేసి సమాజ ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ కోరుట్ల సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు మరెన్నో చేపట్టాలని మరెందరికో వెలుగులు నింపే ఇలాంటి కార్యక్రమం స్ఫూర్తిదాయకమన్నారు ఇట్టి శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు లయన్ గుంటక మహేష్ కార్యదర్శి లయన్ బెజ్జంకి శ్రీనివాస్ రావు కోశాధికారి లయన్ పోలాస రవీందర్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు ఈ సందర్భంగా నేత్ర వైద్యులు వైద్య సిబ్బంది సేవా కార్యక్రమానికి అన్ని విధాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికి అలాగే శిబిరానికి విచ్చేసి సేవలను వినియోగించుకున్న ప్రజలకు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఒకరి జీవితంలో చూపును తిరిగి తీసుకురావడం అంటే కేవలం వైద్యం అందించడమే కాదు వారి కుటుంబానికి కొత్త ఆశను కొత్త వెలుగును అందించడం అలాంటి మహత్తర సేవా కార్యక్రమాలను లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల భవిష్యత్తులో కూడా మరింత విస్తృతంగా కొనసాగిస్తుందని క్లబ్ ప్రతినిధులు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్ గుంటుక సురేష్ బాబు కుందారపు మహేందర్ మంచాల జగన్ ఆడేపు మధు అల్లాడి ప్రవీణ్ పోతాని ప్రవీణ్ గంద్ర అజయేందర్ రావు అన్నం అనిల్ జీవన్ రెడ్డి ఉషా కిరణ్ గుణాకర్ రెడ్డి లక్ష్మారెడ్డి గంగాధర్ రఘునందన్ గంగారెడ్డి కృష్ణ ప్రసాద్ రవీందర్ రాజశేఖర్ జగపతి రెడ్డి వెంకట్రాములు రాధా కిషన్ పరుగు లయన్స్ క్లబ్ సభ్యులు చురుగ్గా పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు

# సర్పంచ్ చేతుల మీదుగా సీఎంఆర్ చెక్.....



శివ్వంపేట వుదయం మెదక్ జిల్ల శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన మన్నే ఆంజనేయులుకు 60 వేల రూపాయల సీఎంఆర్ చెక్కు, లింగోజిగూడ రాజుకు 27 వేల సీఎంఆర్ చెక్కులను పెట్ల సర్పంచ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బుర్ర మురళి గౌడ్. సీనియర్ నాయకులు బొమ్మిడాల శంకర్ చేతుల మీదుగా నేడు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అనంతరం సర్పంచ్ మురళి గౌడ్ మాట్లాడుతూ పేదవారికి సీఎం సహాయ నిధి నుండి వచ్చే మంజూరైన రూపాయలు ఎంతో తోడ్పడుతుందని. కార్పొరేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చి పేషెంట్లకు సీఎం సాయనిధి ఒక వరం లాంటిదని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో. పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాఘవరెడ్డి. ఉప సర్పంచ్ గొల్ల స్వామి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తండ్రి ని పోషించని కొడుకులు...





జగిత్యాల జులై 07 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన కద్లూరి నందయ్య (72) అనే వృద్ధుడిని నలుగురు కొడుకులున్నా పోషించక వేధింపులకు గురి చేస్తున్నారని జగిత్యాల జిల్లా టాస్క అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను మంగళవారం ఆశ్రయించాడు కరీంనగర్ లో ఎవరు సాయం చేయక పోవడంతో జగిత్యాలలో వృద్ధుల కేసులు పరిష్కారం చేస్తున్న హరి అశోక్ కుమార్ అనే వార్తలు వుదయం దిన పత్రిక తో పాటు వివిధ పత్రికల్లో చూసి జగిత్యాల సీనియర్ సిటిజన్ కార్యాలయం కు మంగళవారం వచ్చి ఆ వృద్ధుడు హరి అశోక్ కుమార్ కు గోడు వినిపించాడు వృద్ధుడి కొడుకులకు ఫోన్ లోనే కఠిన శిక్షలు పడే చర్యలు చెబుతూ తండ్రి నుంచి నల్గురు కొడుకులు చేయించుకున్న గిఫ్ట్ డీడ్ లను రద్దు చేయించి తిరిగి మీ తండ్రి పేరిట మార్పిస్తామని హరి అశోక్ కుమార్ చెప్పడం తో మా తండ్రిని బాగా చూసుకుంటామని కేసులు వేయవద్దని బ్రతిమిలాడడంతో పాటు వారి తండ్రి తో ఫోన్ లో క్షమించునాన్నా అని చెప్పడంతో ఆ వృద్ధుడు కృతజ్ఞతలు చెబుతూ తిరిగి కరీంనగర్ వెళ్ళాడు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సిలియేషన్ అధికారి పీసీ హన్మంత రెడ్డి సీనియర్ సిటిజన్ జిల్లా కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు

## హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష...

రాయికల్ జులై 07 (వుదయం ప్రతినిధి) రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2022లో నమోదైన హత్య కేసులో నిందితుడికి మంగళవారం యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ జగిత్యాల 1వ అదనపు జిల్లా అండ్ సెషన్స్ న్యాయమూర్తి జి సునీత రవీంద్ర రెడ్డి తీర్పు వెలువరించారు వివరాల్లోకి వెళితే రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కట్కాపూర్ గ్రామానికి చెందిన పిట్టల గోపాల్ కు బాధిత కుటుంబానికి డ్రైనేజీ కాలువలో వర్షపు నీటితో వచ్చిన చెత్త విషయంలో తరచూ గొడవలు జరుగుతూ ఉండేవి ఈ క్రమంలో తేదీ 29 8 2022 న బాధితుడు అంకయ్య తో మరోసారి వాగ్వాదం చోటు చేసుకుంది ఆగ్రహానికి గురైన నిందితుడు పిట్టల గోపాల్ సమీపంలో ఉన్న కర్రను తీసుకొని అంకయ్య ను వెంబడించి తలపై బలంగా దాడి చేయడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు వెంటనే కుటుంబ సభ్యులు బాధితుడిని మొదటగా రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు అయితే చికిత్స పొందుతూ తేదీ 30 8 2022 న అంకయ్య మృతి చెందాడు ఈ ఘటనపై అంకయ్య కూతురు ఫిర్యాదు మేరకు రాయికల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు దర్యాప్తులో నిందితుడిపై పటిష్టమైన సాక్ష్యాధారాలను సేకరించి న్యాయ స్థానంలో సమర్పించడంతో తేదీ 7 7 2026 మంగళవారం జగిత్యాల 1వ అదనపు జిల్లా అండ్ సెషన్స్ కోర్టు నిందితుడు పిట్టల గోపాల్ (4) యావజ్జీవ కారాగార శిక్ష తో పాటు 5 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన అప్పటి రాయికల్ ఎస్ఐ పి కిరణ్ కుమార్ జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై కృష్ణ కుమార్ అలాగే ప్రభుత్వ తరపున సమర్థవంతంగా వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల నర్సయ్య సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్ కోర్టు కానిస్టేబుల్ నరేష్ సిఎంఎస్ కానిస్టేబుల్ రాజు ను జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ అభినందించారు

## డా. పులికంటి రాధాకృష్ణకు రుడాల్ఫ్ విర్చో వన్ వరల్డ్-- వన్ హెల్త్ ఎక్స్ లెన్స్ 2026 కు జాతీయ పురస్కారం






కొరుట్ల జూలై 07(వుదయం ప్రతినిధి ):పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కొరుట్ల పశువైద్య కళాశాల జీవక్రియల శాస్త్ర విభా గాధిపతి డాక్టర్ పులికంటి రాధాకృష్ణను ప్రతిష్ఠాత్మక జాతీయ పురస్కారం వరించింది. ప్రజారోగ్యం, పశు ఆరో గ్యం,పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా సాగుతున్న ఏక ఆరోగ్యం భావ నపై ఆయన చేసిన విశేష కృషికి గానూ రుడాల్ఫ్ విర్చో వన్ వ రల్డ్ వన్ హెల్త్ ఉత్కృష్ట పురస్కారం 2026 దక్కింది.ప్రస్తుతం ఆయన కొరుట్ల పశువైద్య కళాశాలలో విద్యార్థి విభా గాల బాధ్యుడిగా విధులు నిర్వర్తిస్తూ నే,భారతీయ పశువైద్య సంఘం జాతీ య కన్వీ నర్గా సేవలు అందిస్తున్నా రు.శాస్త్రీయ వ్యాసానికి అగ్రతాంబూ లంప్రపంచ జంతుజన్య వ్యాధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ ఏడాది జూన్ 1 నుంచి జూన్ 30 వరకు అఖిల భారత స్థాయి లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో డా.రాధాకృష్ణ సమర్పిం చిన శాస్త్రీయ వ్యాసానికి జాతీ య స్థాయిలో ప్రథమ గుర్తింపు లభించింది. జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధు లు, కొత్తగా ప్రబలుతున్న అంటు వ్యాధులు, ఏక ఆరోగ్యం ప్రాధాన్య తలపై ఆయన ఈ వ్యాసాన్ని రూ పొందించారు.వివిధ శాస్త్రీయ ప్రచురణలు,ఉపన్యాసాలు, అంత ర్జాల సదస్సుల ద్వారా ప్రజల్లో, పశు వైద్య రంగంలో అవగాహన కల్పించినందుకు గానూ ఆయన ను విద్యా విభాగంలో ఈ అవార్డు కు ఎంపిక చేశారు.పశుధన్ ప్రహరీ ఆధ్వర్యంలో అగ్రోవెట్, వెట్నెట్ మరియు ఇతర ప్రఖ్యాత సహకార సంస్థల భాగస్వామ్యంతో ఈ అవా ర్డును ప్రదానం చేశారు.కళాశాలలో హర్షాతిరేకాలు డాక్టర్ పులికంటి రాధా కృష్ణకు జాతీయ స్థాయి పురస్కారం లభించడం పట్ల కొరుట్ల పశువైద్య కళాశాల అధ్యాపకులు,తోటి శాస్త్ర వేత్తలు,విద్యార్థులు శ్రేయో భిలాషులు హర్షం వ్యక్తం చేశారు. జంతుజన్య వ్యాధుల నివారణ కు, ఏక ఆరోగ్యం ప్రచారానికి ఆయన చేస్తున్న నిరంతర కృషికి ఈ పురస్కారం తగిన గుర్తింపు అని కొనియాడుతూ ఆయనకు ఘనంగా అభినందనలు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా పని చేయాలి...

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

ఇంటింటా ఫీవర్ సర్వేలు డ్రై డే యాంటీ లార్వా చర్యలు క్రమం తప్పకుండా నిర్వహించాలి...

డెంగ్యూ చికున్ గున్యా మలేరియా నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాల...

ఫీల్డ్ స్థాయిలో వాస్తవ పరిస్థితులనే నివేదించాలి...

నిర్లక్ష్యం చేసిన ఒక్క ఇంటి నుంచే సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం...

సీజనల్ వ్యాధుల నియంత్రణ పై విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్






జగిత్యాల జులై 07 (వుదయం ప్రతినిధి) సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి జిల్లాలో వ్యాధుల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు వైద్యశాఖ అధికారులతో మంగళవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో డెంగ్యూ చికున్ గున్యా మలేరియా వంటి సీజనల్ వ్యాధులను పూర్తిగా అదుపులోకి తీసుకురావడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని సూచించారు ఇంటింటా సర్వేలు ఫీవర్ సర్వేలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో డెంగ్యూ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు ఎక్కువగా ఉండే అవకాశమున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.మన పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకుంటే జ్వరం రాదు అనే సందేశం ప్రతి ఇంటికి చేరేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు ఫీల్డ్ స్థాయి వాస్తవ పరిస్థితులనే నివేదికల రూపంలో అందించాలని అనవసరంగా తప్పుడు నివేదికలు సమర్పించడం సరికాదని స్పష్టం చేశారు దోమలు ఎంతో తోరగా వ్యాప్తి చెందుతాయి వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా కార్యాచరణ ఉండాలన్నారు ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి క్రమం తప్పకుండా సర్వేలు నిర్వహించాలని ఇక పై డ్రై డే కార్యక్రమాలను కేవలం శుక్రవారం మాత్రమే కాకుండా ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు ప్రతి ఇంటిలో పాత టైర్లు కూలర్లు పూల కుండీలు ఖాళీ సీసాలు ఇతర నీరు నిల్వ ఉండే వస్తువులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి లార్వా పెరిగే ప్రదేశాలను గుర్తించాలని తెలిపారు ఎంపీడీవోలు మున్సిపల్ అధికారులు స్వయంగా ఫీల్డ్లో పర్యటిస్తేనే ఇటువంటి ప్రదేశాలను గుర్తించగలమన్నారు.గ్రామంలో లేదా పట్టణంలో ఒక్క ఇల్లు ఒక్క ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసినా అక్కడి నుంచే సీజనల్ వ్యాధులు ప్రారంభమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు ప్రతి రోజూ కనీసం 30 శాతం గృహాలను కవర్ చేస్తూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు మెడికల్ కిట్లు పరీక్షా సామగ్రి తగినంత నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు గ్రామాలు పట్టణాల్లో వీధి ఆహార విక్రేతలకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వారి వ్యాపార ప్రాంతాలు పరిశు భ్రంగా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు ఇళ్లలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి మ్యాపింగ్ చేయాలని నీరు నిల్వ లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు అధికారులు సమర్పించే నివేదికలకు క్షేత్ర స్థాయి పరిస్థితులకు వ్యత్యాసం ఉండకూడదని స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించాలని సూచించారు ప్రజలకు ఆరోగ్యం పరిశుభ్రత దోమల నివారణ చర్యలపై గ్రామాలు పట్టణాల్లో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని తెలిపారు కరపత్రాలు చెత్త సేకరణ వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి అనుమానితుల నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షల కోసం పంపించాలని ఆదేశించారు డ్రై డే కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యంతో అమలు చేయాలని ముఖ్యంగా మున్సిపల్ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఫాగింగ్ మిషన్లు ఆయిల్ బాల్స్ యాంటీ లార్వా స్ప్రేలు తగినంత అందుబాటులో ఉండేలా చూడాలని వాటిని పూర్తి స్థాయిలో వినియోగించాలని ఆదేశించారు అన్ని శాఖల ఫీల్డ్ సిబ్బంది ఒకే బృందంగా పనిచేస్తూ సీజనల్ వ్యాధుల నియంత్రణలో సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు సమావేశంలో వైద్యశాఖ అధికారులు జిల్లాలో ఇప్పటి వరకు రెండు డెంగ్యూ కేసులు నమోదయ్యాయని వాటికి అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టామని తెలిపారు.రాపిడ్ రెస్పాన్స్ టీమ్లను ఏర్పాటు చేసి యాంటీ మలేరియా యాంటీ డెంగ్యూ స్ప్రేలు నిర్వహిస్తున్నట్లు వివరించారు ఫీవర్ సర్వేల్లో ఇప్పటి.వరకు ఎవరికీ జ్వర లక్షణాలు గుర్తించలేదని శానిటేషన్ కమిటీల ద్వారా క్రమం తప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు యాంటీ లార్వా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాజ గౌడ్ డిఆర్డిఓ రఘువరన్ డిపిఓ మధుసూదన్ ఎంపిడిఓ లు వైద్య అధికారులు మున్సిపల్ కమీషనర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో మంథని సింగిల్ విండో సీఈవో మృతి



మంథని , జూలై 7 వుదయం ప్రతినిధిమంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో) మామిడాల అశోక్ (48) గుండెపోటుతో ఆకస్మికంగా మంగళవారం మృతి చెందారు. మంగళవారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో అశోక్కు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కార్యాలయం సిబ్బంది మంథనిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్కు తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆయన మృతి చెందారు. మామిడాల అశోక్ 2009 సంవత్సరం నుంచి మంథని సింగిల్ విండో కార్యాలయంలో సేవలందిస్తూ ఇటీవల ముఖ్య కార్యనిర్వహణ అధికారి గా పదోన్నతి పొందారు. అశోక్ స్వగ్రామం పోత్కపల్లి. ప్రస్తుతం ఉద్యోగరీత్యా మంథనిలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. అశోక్ ఆకస్మిక మృతి పట్ల మంథని సింగిల్ విండో అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, డైరెక్టర్లు, సంఘం ఉద్యోగులు, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్లో జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్-2026 ప్రారంభం

– సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ జులై 07 (వుదయం ప్రతినిధి): తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో 3వ జోనల్ లెవల్ పోలీస్ డ్యూటీ మీట్--2026 జులై 7, 8 తేదీల్లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్లో నిర్వహించబడుతున్నాయని సీపీ తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ఈ డ్యూటీ మీట్లో జోన్-3 పరిధిలోని కరీంనగర్, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన మొత్తం 91 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారన్నారు. యూనిట్ వారీగా కరీంనగర్ నుంచి 24 మంది, సిద్ధిపేట నుంచి 19 మంది, రాజన్న సిరిసిల్ల నుంచి 21 మంది, కామారెడ్డి నుంచి 13 మంది, మెదక్ నుంచి 14 మంది హాజరవుతున్నారని తెలిపారు.ఈ డ్యూటీ మీట్ పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సమర్థవంతమైన సేవల అందింపులో మరింత నైపుణ్యం సాధించేందుకు వేదికగా నిలవనుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా శాస్త్రీయ దర్యాప్తు, యాంటీ సబోటేజ్ చెక్, డాగ్ స్క్వాడ్ పోటీలు, కంప్యూటర్ అవగాహన, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ అంశాల్లో పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని మల్టీ జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారని సీపీ తెలిపారు.పోటీల్లో విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాల ప్రకారం బంగారు పతక విజేతలకు రూ.3 లక్షలు, మూడు అడ్వాన్స్ ఇన్క్రిమెంట్లు, వెండి పతక విజేతలకు రూ.2 లక్షలు, రెండు అడ్వాన్స్ ఇన్క్రిమెంట్లు, కాంస్య పతక విజేతలకు రూ.1 లక్ష, ఒక అడ్వాన్స్ ఇన్క్రిమెంట్ అందజేయబడతాయి.

## భక్తిశ్రద్ధలతో అమ్మవార్ల బోనాల సమర్పణ

సకాలంలో వర్షాలు కురిసి,పంట లు బాగా పండాలని ప్రత్యేక పూజలు





ధర్మపురి,జులై 7(వుదయం ప్రతినిధి):ధర్మపురి పట్టణంలో బోనాల ఉ త్స వాలు అత్యంత భక్తిశ్రద్ధలతో,వైభవంగా నిర్వహించారు.స్థానిక కాళీమాత ఆల యం నుండి సంజీ వ్ స్వామి ఆధ్వర్యం లో అమ్మవార్ల బోనాల ఊరేగింపు ఘనంగా ప్రారంభమైంది.శివసత్తుల పూనకాలు,పోతురాజుల విన్యాసా లు,డప్పు చప్పుళ్ల నడుమ భక్తుల కోలాహ లం మధ్య ఈ యాత్ర సాగింది.?సంజీవ్ స్వామి స్వ యంగా బోనాన్ని తలపై ధరించి భక్తి ప్రపత్తులతో ఊరేగిం పుగా తరలి వెళ్లారు.పట్టణ పురవీధుల గుండా సాగిన ఈ శోభాయాత్రలో మార మ్మ,లక్ష్మీ దేవి,గాలి దేవుడు అమ్మవా ర్లకు భక్తులు ఘనంగా బోనాలు సమ ర్పించి తమ మొక్కులను చెల్లించుకు న్నారు.ఈ ఏడాది సకాలంలో సమృ ద్ధిగా వర్షాలు కురవాల ని,రైతులు వేసే పంటలు బాగా పండి ఊరు,వాడ సుభిక్షంగా ఉండాలని అమ్మవా ర్లను వేడు కున్నట్లు సంజీవ్ స్వామి తెలిపా రు.లోకకల్యాణంతో పాటు పాడి పంట లు బాగుండాలనే సంకల్పం తోనే ఈ ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ నిర్వహించినట్లు పేర్కొన్నారు.?ఈ కార్యక్ర మంలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తలపై బోనాల తో ఊరేగింపుగా నడిచారు.భక్తు లకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.అమ్మవార్ల కృపాకటాక్షాల కోసం భక్తులు పెద్ద ఎత్తున తర లిరా వడంతో ధర్మపురి పురవీ ధులు ఆధ్యాత్మిక శోభతో సంత రించుకున్నాయి.





## స్నేహమంటే మాదేరా

**రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మిత్రుడికి రూ.55వేల సాయం**

ధర్మపురి,జూలై 7(వుదయం ప్రతినిధి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడి చికిత్స పొందుతున్న వెడ్డింగ్ ఫొటోగ్రాఫర్ ముడిమడుగు శ్రీనివా స్ను ఆదుకునేందుకు ఎస్సెస్సీ 2003 బ్యాచ్ మిత్రులు మానవ త్వాన్ని చాటుకున్నారు. జగిత్యా ల జిల్లా ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఇటీ వల రోడ్డు ప్రమాదానికి గురయ్యా రు.తలకు బలమైన గాయం కావ డంతో వైద్యులు ఆయనకు బ్రెయి న్ సర్జరీ చేశారు.ప్రస్తుతం శ్రీనివాస్ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లోఉన్న విషయాన్ని గ్రహించిన ఆయన బాల్య స్నేహితుడు డొల్ల మహేం దర్ తోటి మిత్రులందరినీ ఏకం చేశారు.ఆపదలో ఉన్న స్నేహితు డికి అండగా నిలవాలంటూ పిలుపునిచ్చారు.మిత్ర బృంద మంతా తలా ఒక చెయ్యి వేసి తమ వంతుగా రూ.55,000 ఆర్థిక సహాయాన్ని సేకరించారు. మంగ ళవారం జైన గ్రామంలోని శ్రీనివాస్ నివాసానికి చేరుకున్న స్నేహితులు సేకరించిన నగదును కుటుంబ సభ్యులకు అందజేసి భరోసాని చ్చారు. విపత్కర పరిస్థితుల్లో తమను ఆదుకునేందుకు ముం దుకొచ్చిన మిత్రులకు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డొల్ల మహేందర్,బోర్లకుంట సతీష్, భేతీ రాజేందర్,బి.శేఖర్,కె.సుధీర్ రెడ్డి,బి.రాజేష్, లక్ష్మణ్,ఎం.రాజే ష్, కె.గంగారాం,ఎం.మహేష్,గట్ల మోహన్,సుధాకర్ నేత,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చల్ల హరి శంకర్ ను సన్మానించిన రాష్ట్ర కమిటీ



కరీంనగర్ జులై 07 (వుదయం ప్రతినిధి): మున్నూరు కాపు రాష్ట్ర కార్యవర్గం వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వాహన అధ్యక్షుడు చల్లా హరి శంకర్ ను రాష్ట్ర కార్యవర్గంతో సన్మానించారు. వేములవాడ లో జరిగిన మున్నూరు కాపు రాష్ట్ర కార్యవర్గం సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు పుటం పురుషోత్తం పటేల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి అన్ని జిల్లాల నుండి భారీ ఎత్తున జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు భారీ ఎత్తున హాజరయ్యారు. రాష్ట్ర కమిటీ ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మున్నూరు కాపుల అభివృద్ధికి అన్ని జిల్లాలు పర్యటించి క్షేత్రస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చల్లా హరిశంకర్ ను రాష్ట్ర అధ్యక్షుడు పుట్ట పురుషోత్తం పటేల్ అభినందించారు.. వివిధ జిల్లాల నుంచి వచ్చిన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి మేమంటో మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధ కృష్ణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అనంతుల రమేష్, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, సంతోష్ పటేల్, అమర్ వాసలా హరీష్ బొల్లం లింగ మూర్తి ముప్పిడి సునీల్, బొల్లం లింగ మూర్తి, కూరగాయల తిరుపతి కుల బంధావులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం , కేసు నమోదు దర్యాప్తు



మల్యాల మండలం జూలై 07 ( వుదయం ప్రతినిధి ) తేదీ:07/07/2026 రోజున మల్యాల మండలం పోతారం గ్రామం పారిపెల్లి కృష్ణవేణి ఫ/శీ చంద్రశేఖర్, (30 ) ఈరోజు మధ్యాహ్నం నుండి కనిపించడం లేదు అని ఆమె బావ అయిన వారి పారిపెల్లి ప్రతాపరెడ్డి గుర్రాల లక్ష్మి కి ఫోన్ చేసి చెప్పగా ఆమె పోతారంకు వచ్చి బంధువుల ఇండ్లలో చుట్టుపక్కల వెతికిన ఆచూకీ దొరకలేదు అని ఆమె ఇంట్లో నుంచి వెళ్లేటప్పుడు ఎరుపు రంగు చీర ధరించి ఉన్నది అని అట్టి కనిపించకుండా పోయిన మహిళ యొక్క తల్లి గుర్రాల లక్ష్మీ దరఖాస్తు ఇవ్వగా అట్టి దరఖాస్తు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ సందీప్ తెలిపారు